1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

వీల్ చైర్స్ అందజేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జంకుతండా గ్రామపంచాయతీలో వికలాంగులకు ఆదివారం దాత మెరావత్ రామారావు వీల్ చైర్స్ అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వికలాంగులు వీల్ చైర్స్ లేక ఇబ్బందులు పడుతుండడం చూసి తాను 40 వేల రూపాయల విలువగల వీల్ చైర్స్ ను అందించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో దివ్యాంగులకు ఎలాంటి సహాయం అవసరం ఉన్న తాను ముందు ఉంటానని అన్నారు. దివ్యాంగులు దాత రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ధనావతు రమేష్, మాజీ ఎంపిటిసి చందునాయక్, ధనావతసురు, ధనావత రవి, యూత్ ధనావత్ నరేందర్, ధనావత్ పవన్, ధనవత రాజ్ కుమార్, ధనావత స్వామి నాయక్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన ట్రైకర్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పొట్టేవాని తండా కు చెందిన మూడవత్ శివాజీ నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం ట్రైకర్ మాజీ చైర్మెన్ ఆల్ ఇండియా బంజారా సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామ్ చందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు నాయక్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాతవత్ రవి నాయక్ ,మండల పాక్స్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి రాష్ట్ర నాయకులు బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు రామావత్ శ్రీకర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ రవి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి,నాగార్జున సాగర్ ప్రధాన కార్యదర్శి మూడవత్ లక్ష్మణ్ నాయక్, బాషా నాయక్ ఉన్నారు.

తాగునీరు,విద్యుత్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈ వేసవి లో నల్గొండ జిల్లాలో సాగు, తాగునీరూ,విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు ,ఏఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సమ్మతించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు ,తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్లతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, ,15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన ,మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపనలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డీఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. సమావేశం ప్రారంభించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏఎంఆర్‌పి ద్వారా తిప్పర్తి ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీరు

ఏఎంఆర్పి ద్వారా తిప్పర్తి మండలంలోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందువలన ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ చేశారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఎంఆర్పి ద్వారా అందిస్తున్న సాగునీటి సరఫరాను పరిశీలించారు. డీ-40 ప్రధాన కాలువ కింది 11.ఎల్ మైనర్ కాలువ ద్వారా మామిడాల పెద్ద చెరువు నింపే క్రమంలోకాలువ తవ్వకానికి రైతు పురుషోత్తమ రావు అభ్యంతరం తెలుపగా, ఈ విషయమై మంత్రి అధికారులతో నష్టపరిహారం వివరాలన్నింటినీ తెలుసుకున్న అనంతరం మామిడాల పెద్ద చెరువు నుండే నేరుగా పురుషోత్తమ రావు తో మాట్లాడి కెనాల్ తవ్వేందుకు సహకరించాలని, దానివల్ల చెరువు కింద ఉన్న సుమారు 160 నుండి 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని కోరగా, అందుకు పురుషోత్తం రావు అంగీకారం తెలిపారు. పూర్తిస్థాయిలో కాలువ తవ్వే వరకు తాత్కాలికంగా తవ్వకం ఏర్పాటు చేసుకొని చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

మామిడాల పెద్ద చెరువు సమీపంలోనే వడ్డెర కులానికి చెందిన ముత్తం రాజేశ్వరి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తుండడాన్ని చూసిన మంత్రి తక్షణమే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎం పి డి ఓ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అంతేకాక అప్పటివరకు తాత్కాలికంగా నివసించేందుకు 50 వేల రూపాయలు తో ఉండేందుకు షెడ్ లాంటిది ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్ అండ్ డిప్యూటీ ఇంజనీర్ గణేష్,జిల్లా స్థాయి అధికారులు ఉన్నారు.

నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24, 25, 26 తేదీలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇండ్లు, భూ సమస్యలు, సాగు, త్రాగు నీరు, రోడ్లు తదితర అన్ని సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం చేపట్టిందని, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, జలరమేష్, కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, గడగొజు రవీంద్రచారి, చిలుకూరు సైదులు,ఉట్కూరు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నాగర్జునసాగర్



సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డిపై తెలంగాణ అసెంబ్లీలో చేసిన సస్పెన్షన్ను వెంటనే రద్దు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ఆదివారం ఒక కార్యక్రమంలో హాజరైన అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఏకైక శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సెషన్స్ నుండి సస్పెండ్ చేయనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ స్పీకర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడడని సాకు తో సస్పెండ్ చేయడం, ప్రశ్నించే వారిని గొంతు నొక్కడమే అన్నారు. సస్పెన్షన్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో టిఆర్ఎస్ పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వకూడదని దురుద్దేశంతో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని ప్రభుత్వ అసమర్ధతను ప్రశ్నిస్తారని భయపడి ముందుగానే ఒక పథకం ప్రకారం జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నబీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రమేష్ జి, పెద్దవూర మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవి నాయక్, నాయకులు చంద్రమౌళి నాయక్, శేఖర్ ఆచారి పాల్గొన్నారు.

నాగరాజును పరామర్శించిన పలువురు నాయకులు

నవతెలంగాణ- నార్కట్ పల్లి

పట్టణానికి చెందిన ఫిజియోథెరపిస్ట్ కలకూరి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఇంటి వద్దకు వెళ్లి ఆదివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సట్టు సత్తయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ . సమద్. సంపత్. తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవలను ఆశీర్వదించారు.కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి సహదేవులు కుమారుడి వివాహానికి, నకిరేకల్ మండలం ఆర్లగడ్డ గూడెం లో ముదుగు కొండల్ రెడ్డి కుమార్తె వివాహానికి, నకిరేకల్ పట్టణ కేంద్రంలో బండి నాగయ్య కుమారుడి వివాహానికి, నల్గొండ పట్టణ కేంద్రానికి చెందిన ముంత శ్రీనివాస్ కుమారుడి వివాహానికి హాజరై ఆశీర్వదించారు.

నకిరేకల్ మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన యంపల్ల మల్లారెడ్డి కుమారుడి వివాహానికి, నకిరేకల్ మండలం ఆర్లగడ్డగూడెం గ్రామానికి చెందిన మోదుగు కొండల్ రెడ్డి మనుమరాలి వివాహనికి, గోరెంకలపల్లి గ్రామానికి చెందిన కొమ్మనబోయిన అంజయ్య కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే అంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని నాగార్జునసాగర్ నియోజకవర్గం నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు . ఆదివారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఆయన నాగార్జునసాగర్‌లో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని అంబేద్కర్ సెంటర్లో స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో హిల్ కాలనీకి చెందిన అందుగుల రాజీవ్, రాహుల్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా మహారాజుల సేవా సంఘం సభ్యులు వీరబాబు, జి బద్రి, కే పుల్లారావు బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు కే రాందాస్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రమోద సాహితీ సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలో ప్రమోద సాహితీ సంస్థ సర్వసభ్య సమావేశం ఆదివారం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2025 -27వ సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నికలు ఎన్నికల అధికారి కుకుడాల గోవర్ధన్ సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు సిలువేరు నరసింహ, అద్దెల లక్ష్మారెడ్డి ,ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, కోశాధికారి సిలువేరు కృష్ణ ,కార్యదర్శులు జిట్ట రాజు, సోమిరెడ్డి శంకర్ రెడ్డి ,సిలివేరు యాదగిరి, నర్రా బిక్షం రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దాసరి శ్రీరాములు, పిల్లలమర్రి కృష్ణ ,కాసుల ఆంజనేయులు ,కంచి రవికుమార్ ,గౌరవ సలహాదారులుగా కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి , డాక్టర్ సాగర్ల సత్తయ్య, పగిటిపాటి నరసింహ తదితరులను ఎన్నుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రంలో శ్రీ సాయినాథ్ మొబైల్స్ ఎలక్ట్రానిక్ షాపు యజమాని భానుక ఉదయ్ తండ్రి మహేష్ అన్న భానుచందర్ ల జ్ఞాపకార్థం ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ ,చికిలం మెట్ల అశోక్, పల్లె వెంకన్న, జయ్యారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలేసుకున్న వారికి ఇంద్రమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలోని అంబేద్కర్ కాలనీ లోని సర్వేనెంబర్ 115వ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలందరికీ కూడా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి కొండమల్లేపల్లి పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పాలకులకు గానీ, అధికారులకు గాని, ప్రభుత్వానికి గాని పట్టింపు లేదన్నారు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమందికి ఇండ్ల పట్టాలి ఇచ్చి తూతూ మంత్రంగా దులుపుకున్నారే తప్ప అర్హులైనటువంటి పేదలందరికీ కూడా ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని అన్నారు ఇల్లు పట్టా లేనటువంటి ప్రతి ఒక్కరికి కూడా ఇండ్ల పట్టాలు ఇచ్చి పేదలకు ఇంద్రమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక సిసి రోడ్ లేక మంచినీటి సౌకర్యం లేక విద్యుత్ సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పాలకులు, అధికారులు గుర్తించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు, కార్యదర్శి మొగుళ్ళ శ్రీనివాస్ నాయక్, మాజీ మండల కార్యదర్శి రమావత్ లక్ష్మణ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావాలి కృష్ణయ్య, సత్యనారాయణ చారి, బొడ్డుపల్లి లక్ష్మమ్మ ,రమాదేవి,సుజాత, కళమ, నిషిత, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఇంటింటి సర్వే లో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో మనుల అరుణ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, శాఖ కార్యదర్శి ఎం.అరుణ, కౌసల్య, లలిత, అరుణ, రావులమ్మ, లక్ష్మి, నర్సమ్మ, వీరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు పరిహారం ఇవ్వండి

నవతెలంగాణ-నకిరేకల్



భూగర్భ జలాలు అడుగంటి ఎండుతున్న పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నోముల గ్రామంలో పోరుబాట లో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి ఎస్ఎల్బీసీ కాలువ ప్రవహిస్తుందని ఆ కాలువకు సుమారు 200 మీటర్ల దూరంలో పెద్ద రాసి కుంట చెరువు ఉన్నదన్నారు. ఈ చెరువును రిజర్వాయర్ గా మార్చితే సుమారు 100 ఎకరాల భూమి సాధ్యం సేద్యమవుతుందన్నారు అంతే కాకుండా భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావులలో నీరు లభిస్తుందన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ కనెక్షన్లు ఇంటింటికి ఇచ్చారు కానీ టెస్టింగ్ కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో మిషన్ భగీరథకు సంబంధించిన 1.20 లక్షల లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉందన్నారు. గ్రామంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు ఎరుకల అంజయ్య, శాఖ కార్యదర్శి గ్యార సైదులు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, జోహార, వెంకటయ్య పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వీధులలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 90 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి, మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో సమస్యలు తలెత్తకుండా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి జిల్లాలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ ఎమ్మె సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, పసునూరి యుగేందర్ రెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా పుష్పక విమాన రథోత్సవం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వర స్వామి (జాతర) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం విమాన రథోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల మధ్య స్వామివారి రథాన్ని అనే ప్రారంభించి ముందు వెనుకకు లాగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతం అంతా పచ్చని పంటలతో, సిరిసంపదలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, వంశపార్యపర్య అర్చకులు, స్థానిక నాయకులు, తదితరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్‌గౌడ్, కోడి గిరిబాబు, పల్లె వెంకన్ననల్లగంటి మల్లేష్,గండూరి జనార్దన్, బూతారాజు ఆంజనేయులు, దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి , కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ-మునుగోడు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను భగత్ సింగ్ స్ఫూర్తి తోటి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని పోరాటాలకు సిద్ధం కావాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల 9వ మహాసభలు యాసరాని శివ నగర్ లో యాసరాని వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ఎక్కి స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం వదులుకున్నారని గుర్తు చేశారు. ఈ పాలక ప్రభుత్వాలు యువజన రంగం పట్ల, విద్యారంగం పట్ల కపట ప్రేమను చూపిస్తుందని బడ్జెట్లో ఈ రంగాలకు అరకోర నిధులను కేటాయిస్తూ ఈ రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. విద్య, వైద్యం, యువజన రంగాలకు రానున్న బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కడుతూ తమ పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ స్మారక వారోత్సవాలూ నిర్వహిస్తున్నామని అందులో భాగంగా అన్ని గ్రామ, మండలాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శులు కట్టా లింగస్వామి, మిరియాల భరత్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు పగిల్ల పరమేష్, పగిళ్ల యాదయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, చెనగోని గణేష్, ఎండి సిద్దిక్, మలిగ శివ, లింగస్వామి, శ్రీను, వెంకటేష్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలం తాటిపాముల గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి కొణిదల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల వల్ల అమ్మ వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ కలగాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నందాపురం గ్రామంలోని మాజీ సర్పంచ్ ఎర్ర నర్సయ్య మాతృమూర్తి మల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల టీఆర్ఎస్ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, నక్క దయా యాదవ్, నరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

నవతెలంగాణ-మునగాల



భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 124 జయంతిని ఆదివారం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వంగ వేటి వెంకట గురుమూర్తి, వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్ కుమార్, జోనల్ చైర్మెన్ కాపర్తి మణికంఠ కుమార్ ఆర్యవై శ్య పెద్దలు ప్రసాద్, గన్నవరపు వెం కన్నమండల వాసవి క్లబ్ కార్యదర్శి బ్రాహ్మదేవర అఖిల్, మండల వాసవి క్లబ్ ట్రెజరర్ కందిబండ సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సమాజానికి మంచి బాటలు చూపాలి

- కోదాడ విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- విశ్రాంత ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్





విశ్రాంత ఉద్యోగులు సమాజానికి మంచి బాటలు చూపాలని, కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్ల కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతంలో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శ నీయమన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు. కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. సమాజానికి విద్య వైద్యంతో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో అవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభి ప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. సమాజం లో విశ్రాంత ఊద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగులపై అభిమానంతో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు. ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తి ని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుస నీ విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు. కాగ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉదోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏలు, ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనేపల్లి శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యధర్షులు, మండల బాద్యులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. విశ్రాంత ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులేనన్నారు. తానూ ఒక విశ్రాంత ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, విశ్రాంత ఉద్యోగులకు రుణపడి ఉంటామన్నారు. విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లన్నీ న్యాయమైనవేనని పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్ జీతాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్దారులు పింఛన్ కోసం ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 55 వేల పోస్టులు భర్తీ చేశామని 11 టీచర్ పోస్టులు నింపామన్నారు గత పది ఏళ్లలో టీచర్ల ప్రమోషన్లు బదిలీలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియారిటీ ఆధారంగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేశామన్నారు అన్ని శాఖల్లో పదోన్నతులు బదిలీలు పారదర్శంగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేని అన్నారు మూడు దశాబ్దాల పాటు ప్రజలకు సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపుని ఇస్తుందన్నారు గత మూడు దశాబ్దాల నుండి కోదాడ హుజుర్నగర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం కల్పించారని ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డు సమస్య న్యాయమైనదేనని మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. 60 ఏండ్లు నిండిన మీలో ఉన్న ఉత్సాహం చూసి తాను ఆశ్చర్యపోతున్నానని రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించి అందరికీ విశ్రాంత ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనిఆడారు.

ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ..

ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం తన నిధుల నుండి గరిడేపల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి రూ.5 లక్షల నిధులు కేటాయించారు. అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలోనే తొలిసారిగా కోదాడలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయని అదేవిధంగా పెన్షనర్ల పితామహుడు నకారే విగ్రహం కూడా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలోనే ఏర్పాటు చేశారని ఇవిచారిత్రాత్మకంగా నిలిచిపోతాయన్నారు. ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారానికి రాష్ట్ర సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు. క్యాష్ లెస్ హెల్త్ కార్డుల సమస్య పరిష్కరించాలని, హెల్త్ కార్డుల కోసం వన్ పర్సెంట్ చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ.. అందరి సహకారంతో రాష్ట్రస్థాయిలో మూడు రోజులపాటు కోదాడలో క్రీడా సాంస్కృతిక సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి విశ్రాంత ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. రావెళ్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, క్లబ్ అధ్యక్షులు పట్టాభి రెడ్డి వినపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు...

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రారంభ సమావేశ ఉత్సవాల్లో రిషి డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు విశ్రాంత ఉద్యోగుల కళాకారుల పాటలు పౌరాణిక ఏకపాత్రాభినయాలతో సభా ప్రాంగణం మారుమోగిపోయింది. మరో రెండు రోజులపాటు టెన్నికాయిట్, షటిల్, క్యారమ్, చెస్, సాంస్కృతిక పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు సీతారామయ్య వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెనపహాడ్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరుబాటలో ప్రజలు పాల్గొనాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల ఉదాసీన వైఖరి వల్లనే ఎసంగి వేసిన వరి పొలాలు శ్రీరామ్ సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలకు సరైన పద్ధతిలో సమయానికి నీరు విడుదల చేయక పోవడం తో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నిలువునా ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయటం లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామాల్లో పరిపాలన స్తంభించిందని, స్థానిక సంస్థలకు ఎన్నికలు సరైన సమయం లో నిర్వహించక పోవడంతో నిధులు లేక క్షేత్ర అధికారుల చేతిలో అధికారాలు లేక కనీస మౌలిక సదుపాయాలు కూడా కలిపించలేక పోవడం వల్ల సమస్యలు పేరుకు పోతున్నాయని వాపోయారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 17,18 తేదిల్లో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సామూహిక దీక్షలు ,26న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- గోదావరి జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ బీసీ కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి,వ్యవసాయ ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదివారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన నిర్వహించిన సీఎం కృతజ్ఞత సభలోవారు మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏబిసి వర్గీకరణ బిసి కులగ ణను చేయడంలో గత ప్రభుత్వాలు విఫల మయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసి నందుకుగాను కృతజ్ఞతా పూర్వకంగా ఎమ్మెల్యే మందుల సామిల్ అధ్యక్షత నిర్వహించే సభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అగ్రవర్ణ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని పూర్తిగా ఎమ్మెల్యే పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దేశానికి దిక్సూచి అన్నారు. ఎస్సీల ఏబిసి వర్గీకరణ కులగణన చేసి చూపించామని అన్నారు. దీని ప్రకారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీల వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు కలిగిస్తామని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ నాకు సూర్యాపేట మరియు తుంగతుర్తి నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళ లాంటివి అన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ,జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, సర్వోత్తమ్ రెడ్డి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మరి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధాకృష్ణ రావు శాలిగౌరారం తుంగతుర్తి తిరుమలగిరి నాగారం మద్దిరాల నూతనకల్లు మోత్కూరు అడ్డగూడూరు మండలాల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

- క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి పనిచేసి తమ సమస్యలను పరిష్కరించుకుందామని సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాల యంలో నిర్వహించిన సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అనేక సమస్యల పైన అసోసియేషన్ ఐక్య మత్యంతో పోరాటం చేసిందన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ ల విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల అసోసియేషన్ లతో కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు. నూతన భవనం కొనుగోలు కు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేశారని వారందరికి ధన్యవాదములు తెలిపారు. భవన నిర్మాణానికి అధిక నిధులు ఇచ్చిన సిఎం ఆర్ షాపింగ్ మాల్ యాజ మాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో నూతన ప్యాషన్లకు అనుగుణంగా కొత్త స్టాక్ తీసుకుని వచ్చి, తక్కువ లాభాలతో అమ్మే దుకాణాలను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో కస్టమర్ లతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులుగా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూధన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్ కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్,పిఆర్ వొ పాపని యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్ కర్ ప్రకాష్, కాట్కూర్ సత్యనారాయణ, పెండెం రామమూర్తి, ఈగ దివాకర్, ఈగ శ్రీనివాస్, వజినేపల్లి రామారావు, యలగందుల గౌతమ్, గోలి వెంకటేష్, ఉప్పల నరసింహారావు, అబ్దుల్ జహీర్, మహమ్మద్ జానిపాషా, ఎలగందుల శ్రీనివాస్, బాల్నె క్రాంతి కుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్లు ,స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెంచికల్ దీన్నే గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న నేటికీ ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక గ్రామంలో మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ నేటికి అమలు కాలేదు అన్నారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేతి వృత్తుదారుల పింఛన్లు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచలేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12000 ఇస్తామని చెప్పిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. రైతాంగానికి రైతు భరోసా, రుణమాఫీ నేటికి పూర్తి కాలేదు అన్నారు. సన్నధాన్యానికి కింటాకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క కింటాకు బోనస్ ఇవ్వలేదన్నారు. కూలీలకు 100 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్, నాయకులు రేవెల్లి బిక్షం, మర్రి వెంకటయ్య, కోడి రెక్క పెద్ద వెంకటయ్య, బోయిళ్ళ వెంకటమ్మ, కొదమగుండ్ల లింగమ్మ, కోడి రెక్క వేణు, సైదులు, అనుముల పూరి సాయిలు పాల్గొన్నారు.



5వ వార్డులో అనేక సమస్యలు

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

పట్టణంలోని ఐదవ వార్డ్ సుందరయ్య నగర్‌లో అనేక సమస్యలునెలకొని ఉన్నాయని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే పోరుబాట యాత్రలో భాగంగా ఆదివారం వార్డులోని సమస్యలను పరిశీలించి,సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు మిషన్ భగీరథ నీరు సైతం రావట్లేదని, వీధిలైట్లు లేవన్నారు. ఇండ్లు, ఇండ్లస్థలాలు లేవని తమ బృందం దృష్టికి వచ్చింద న్నారు.ప్రధానంగా సబ్ జైల్ నుండి వచ్చే మురుగునీరుతో ఆప్రాంతంలో తీవ్ర దుర్గంధం వస్తుందని,ప్రజలు ఇండ్ల ముందు కూర్చునే పరిస్థితి కూడా లేదని, ఇంట్లో అన్నం తింటున్న ఆ వాసనకు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆప్రాంత మహిళలు వాపోయారన్నారు. దుర్వాసన వల్ల తలనొప్పులు,ఇతర వ్యాధులు కూడా వస్తున్నాయని వెంటనే మురుగునీరు కాలువలోకి రాకుండా సరాసరి పెద్ద డ్రైన్ లోకి వెళ్లేటట్లు పైపులైన్ వేయాలన్నారు. సర్వే కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, శాఖ కార్యదర్శి తురక వీరయ్య, పట్టణ కమిటీ సభ్యులు చిన్నం వీరమల్లు, శీలం వెంకన్న,సంపాకుల వీరస్వామి, ఇందిరాల త్రివేణి,పంగా వెంకటి, తురక వెంకన్న, బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర, తురక ముట్టమ్మ, బుద్ధి ప్రియాంక, శీలం సావిత్రి, ఝాన్సీ,గోనెల వెంకటమ్మ, తురక విజయ్, తురక వినోద్ పాల్గొన్నారు.

నరసింహుని నిత్య కల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో ఆదివారం స్వామి వారికి నిత్య కల్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి శాస్త్రోతముగా నిర్వహించారు. కల్యాణంలో దంపతులు ఆవుల గురు ప్రసాద్ జాగృతి దంపతులు పాల్గొన్నారు.

దయాకర్ గుప్తాకు వాసవి వైభవ పుత్ర అవార్డు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక, సామజిక సేవా కర్త ఈగా దయాకర్ గుప్తా వాసవి వైభవ పుత్ర అవార్డు అందుకున్నారు. ఆదివారం సికింద్రాబాద్ లోని హరి హర కళా మందిర్ లో సినీ నటులు కోట శంకర్ రావుల చే అవార్డ్ అందుకోవడం జరిగింది. సర్ సి వి రామన్ అకాడమీ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారి ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన 2 తెలుగు రాష్ట్రాల లోని సుమారు 150 మందికి బ్రహ్మ శ్రీ డా. శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి అవార్డులు అందుకున్నారు. ఈగ దయాకర్ గుప్తా శ్రీ వాసవి మాత సేవా సమితి ద్వారా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు సదాచార్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుపేద వధువులకు దాతల సహాయంతో పుస్తె మట్టెలు అందించారు. అవార్డు తో పాటు ఉగాది మహోత్సవ స్వర్ణ కంకణం, మెమెంటో, నంది విగ్రహం, గోల్డ్ మెడల్, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ అవార్డు విశ్వమాత వాసవి మాత పేరుతో అందుకోవడం ఎంతో సంతోషం గా ఉందని పేర్కొన్నారు.అవార్డు వల్ల సమాజానికి ఇంకా సేవ చేసే భాధ్యత పెరిగిందన్నారు. సర్ సి వి రామన్ అకాడమీ నిర్వాహకులు ఎం వెంకటేశ్వర్‌రావుకు ధన్యవాదములు తెలిపారు.

పేద గిరిజన విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ అభినందనీయం

నవ తెలంగాణ-సూర్యాపేట



గిరిజన బాలికలు, బాలుర హాస్టల్ లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్లు, పెన్నులు) అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, ఆత్మకూర్ (ఎస్) మండల విద్యాధికారి పాతులోతు ధారాసింగ్ రాథోడ్ అన్నారు. దాత బి శివనాగులు నాయక్ రూ.35 వేలతో ఆదివారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో 500 మంది గిరిజన విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యూఓ శంకర్ తో కలిసి ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో గిరిజన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల, బాలుర సంక్షేమ హాస్టల్ ఉన్న విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రిని అందించేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు తావుర్యా నాయక్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్, ధరావత్ రవీందర్ నాయక్, లావుడ్యా చందులాల్ నాయక్, బి రవి నాయక్, బి రాజు నాయక్, జి దీప్ సింగ్, హాస్టల్ వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నమ్మకానికి మరో చిరునామా లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్'

నవతెలంగాణ-సూర్యాపేట



కస్టమర్ల నమ్మకానికి మరో పేరుగా లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ నిలుస్తుందని దుకాణ యజమానులు గుడిపాటి నాగరాజు, బిక్కు మల్ల రాఘవేందర్ లు తెలిపారు. ఆదివారం స్థానిక నల్లాల బావి సెంటర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లక్ష్మీ రాజేశ్వరి జ్యుయెలర్స్ షో రూమ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ లో మజూరి, తరుగు లేకుండా నాణ్యమైన 91.6 బిఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు లభిస్తాయని తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు నాణ్యతగల బంగారు ఆభరణాలను మార్కెట్ ధరకు అమ్మకాలు చేస్తున్నామని పేర్కొన్నారు. మా వద్ద వెండి వస్తువులు, వెండి పూజా సామాన్లు నూతన వెరైటీలలో తయారు చేసినవి అమ్మబడునని తెలిపారు. మిత్రులు శ్రేయోభిలాషులు నూతన వ్యాపారాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిక్కుమళ్ల అనిత, బిక్కుమళ్ల పుష్పావతి, బిక్కుమళ్ల అతిథి కృష్ణ, తిరునగరు శ్రీనివాసు, ఉమాదేవి, మచ్చా శంకర్, కవిత, గుడిపాటి శేషయ్య, నాగవల్లి, కృష్ణప్రసాద్, కక్కిరేణి చంద్రమోహన్, మాడుగుల నవీన్, బచ్చు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

ప్రారంభానికి నోచుకోని గ్రామపంచాయతీ భవనం

- అద్దె భవనంలో అరకొర వసతులు

నవతెలంగాణ-నూతనకల్



గత రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ పరిపాలన సౌలభ్యం నిమిత్తం ఆవాస ప్రాంతాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి పంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన కోసం సర్పంచి పరిపాలన అధికారిగా గ్రామపంచాయతీ కార్యదర్శులను నియ మిస్తూ పరిపాలన కొనసాగించారు మండల పరిధిలో సుమారు నాలుగు నూతన గ్రామ పంచాయతీలకు గత శాసనసభ సభ్యులు గాదరికిషోర్ కృషితో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఆ సందర్భంగానే బక్క హేమ్లా తండా గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల అభ్యయంతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తి అయి ఆరు నెలలు కావస్తున్న ఇంకా ప్రారంభం కాలేదు. గ్రామ పెద్దలు ప్రారంభానికి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ ప్రారంభించాలని కోరగా అతను సమయాన్ని నిర్ణం యించారు కానీ దురదృష్టవశాత్తు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణించడంతో సంతాప దినాల సందర్భంగా ప్రారంభాన్ని వాయిదా వేయడం జరిగింది అనంతరం ఎన్నికల కోడ్‌తో ప్రారంభించలేదు . ప్రస్తుతం ఎటువంటి ఎన్నికల కోడ్ నిబంధ నలు లేనందున వెం టనే అధికారులు శాసనసభ సభ్య లు స్పందించి పంచాయతీ భవ నా న్ని ప్రారంభించాలని ప్ర జలు కోరుకుంటున్నారు అద్దె భవనంలో ఒకే గది ఉండడంతో అరకొర వసతులతో పరిపాలనకు మౌలిక సదుపాయాలు లేక సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన భవనాన్ని ప్రారంభించాలి. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు అద్దె భవనాలతో అధికారులు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఉండడం సోషనీయమని నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని పులిగిల్ల, మొగిలిపాక గ్రామాలలో ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయా గ్రామాలలో రైతు పంట పొలాలు సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని కాలువ నిర్మాణం నిర్లక్ష్యం వల్లనే రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వం బునాదిగాని కాలువ తక్షణమే పూర్తి చేసినట్లయితే భూగర్భ జలాలు నిండి బావుల్లో బోరు బావుల్లో నీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఎండిపోయిన పంట పొలాలను సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాఘవరెడ్డి, వేముల రాములు, బుగ్గ బీరు మల్లయ్య వీరారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థిక సహాయం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయి పేట ఆదివారం, మైలారం మేఘమాల మైసయ్య కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువు వరులని మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జాంగిర్ గౌడ్ ఆశీర్వదించి, తమ సొంత నిధులతో ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గజం లచ్చి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లాల శ్రీశైలం యాదవ్, చల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మూసీ జల కాలుష్యాన్ని నివారించాలి



- గోదావరి నది జలాల అందించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మూసీ జల కాలుష్యాన్ని నివారించి, గోదావరి నది జలాలు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ కోరారు. ఆదివారం భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటన చేసి, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న కాలువను పైపులు వేసి పూడ్చి ప్రమాదాలను నివారించాలని, ఎక్కడికక్కడ గ్రామంలో పేరకుపోయినా చెత్తను తొలగించాలని, అన్ని వార్డులలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం, మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, కడారి కృష్ణ బొల్లెపల్లి స్వామి,ఎదునూరు జమ్మయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బాలనరసింహ, తోటకూర మల్లేశం ఎండి అఫ్జల్, బొల్లెపల్లి క్రాంతి, గంగనబోయిన రాజు, నాన్నపురం నాగయ్య, భీమయ్య, కృష్ణ, దామోదర్ రెడ్డి, అందే లక్ష్మయ్య, చేగురు స్వామిలు పాల్గొన్నారు.



ప్రతి ఎకరాకూ రూ.30 వేల నష్టపరిహారమివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

నీళ్లలేక వరిపంట ఎండిపోయిన ప్రతి ఎకరాకూ రూ.30 వేల చొప్పున నష్ట పరికరం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి ఎండిన వరి పంట పొలాలను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి రైతులను అప్పుల ఊబిలోనుంచి బైటకు తీసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు నేడు నష్ట పోయారని తెలియజేశారు. మండలంలోని అనేక గ్రామాలలో పంట పొలాలు ఎండిపోయాయని తెలియజేశారు. అధికారులు యుద్ధప్రాతిపదికన మండల వ్యాప్తంగా పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, గ్రామ శాఖ కార్యదర్శి ఇంజ లింగం, గ్రామ శాఖ నాయకులు పసునూరి అశోక్, నేరడి భాస్కర్, వడ్లకొండ యాదగిరి , నేరడి శివ, వడ్లకొండ భిక్షపతి పాల్గొన్నారు.

'యువత ఆలోచన సరళి మారాలి'

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యువత ఆలోచనల సరళి మారాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ ఆర్ కే హాస్పిటల్ అధినేత శనివారం సాయంత్రం తుర్కపల్లి మండలంలోని దత్తయి పల్లి గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 7వ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ అన్నారు. మీ ఆలోచనలు చర్చించే ఇది ఒక వేదిక అని, నూతన ఆలోచనతో మా ముందుకు రండి మీ గమ్య స్థానం చేరేవరకు మేము తోడు ఉంటాము చూడండి అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ఆలోచనలు బయటకు తీయాలి ప్రగతి పథంలో నడవాలి స్వశక్తిని చాటాలని పేర్కొన్నారు. అనంతరం ఎరుకలి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక గ్రూపుగా ఏర్పడి డిస్కషన్ చేసుకొని ఒక నిర్ణయం తీసుకొని దాని అమలు చేసి ఉపాధి పొందడంలో మార్గాన్ని చూపించే దిక్సూచే ఈ సంస్థ అని చెప్పడం జరిగిందనారు. అధ్యాపకులు పోతురాజు కృష్ణయ్య మాట్లాడుతూ యూత్ వ్యసనాలతో కాలాన్ని వృధా చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం జాయింట్ సెక్రెటరీ యేంపల్ల కొడల్ రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, శ్రవణ్ కుమార్, గ్రామ కరోబార్ స్వామి, వార్డ్ మెంబర్ కృష్ణ, చిన్నారెడ్డి, కొండంనాగరాజు, జేరిపోతుల కరుణాకర్ పాల్గొన్నారు.

గత స్మృతుల కలయికే ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-భువనగిరి

గత స్మృతుల కలయికనే ఆత్మీయ సమ్మేళనమని రాష్ట్ర ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాల రాష్ట్ర అధ్యక్షులు, జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల 2012-15 బీఎస్సీ, బీజెడ్సి విద్యార్థి బృందం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అనేక జ్ఞాపకాల కేంద్ర మని, జీవిత లక్ష్యాల విద్యా కేంద్రాలని అన్నారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆత్మీయ సమ్మేళనాని ఏర్పాటు చేసుకోవడం అంటే శుభ పరిణామం అని అన్నారు. విద్యార్థులంతా జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని, సమాజానికి, ఇంటికి తోడ్పాటు నందించాలని అన్నారు. విద్యార్థులంతా తోటి విద్యార్థులకు కష్ట సమయంలో తోడ్పాటు అందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాగృతి కళాశాల అనేకమంది విద్యార్థులను ఇప్పటికీ సమాజంలోనీ అనేక రంగాల్లోకి అందించిందని తెలిపారు. నిత్యజీవితంలో కష్ట ,దుఖాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. జాగృతి కళాశాలను విద్యార్థులంతా ముందు వరుసలో నిలబెడుతున్నారని అన్నారు. జాగృతి కళాశాల విద్యార్థి విజయ కేతనానికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, అధ్యాపక బృందం నరేష్, కృష్ణయ్య, సుభాష్, నరసింహ, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మీరు మాట్లాడితే నీతులు.. ఎదుటి వాళ్లవి భూతులా ?

- ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

కేసీఆర్ మాట్లాడితే నీతులు.. ఎదుటి వాళ్ల మాట్లాడితే భూతులా అని మాజీ మంత్రి హరీష్ రావును భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశంలో బూతు పురాణానికి పేటెంట్ హక్కు అంటూ ఉంటే అది మీ మామ అయిన కేసీఆర్‌కే ఉంటుందన్నారు. గత పది సంవత్సరాలలో ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి కేసీఆర్ ఎన్నో బూతు మాటలు, తిట్లు తిడుతూ ఒక బూతు పుస్తకమే రాసి ఉండొచ్చు అని ఎద్దేవా చేశారు. హరీష్ రావు ఈయాల మీరు వచ్చి నీతులు చెప్పడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నదన్నారు. రేవంత్ రెడ్డి మాటల గురించి నువ్వు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ప్రజా పాలనను అందిస్తున్నటువంటి వ్యక్తి అని కొనియాడారు. మనం ఎదుటివారిని అనేముందు ఇతరులు గురించి మాట్లాడే ముందు ఒక్కసారి నీ వీపును నువ్వు చేసుకోవాలన్నారు. మేము ఎన్ని వేల ఉద్యోగాలు ఇచ్చాం అనేది యువతకు తెలుసున్నారు. 24 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన విషయం రైతులకు తెలుసు మీరు పదేపదే వీటి గురించి మాట్లాడుతూ మా ముఖ్యమంత్రికి సవాళ్లు విసరడం మానుకోవాలన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

నవతెలంగాణ-భువనగిరి



అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని భువనగిరి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్యుల సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి గ తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వళ్లాపు విజయ్, పాల్లేపటి రవికుమార్, మోతె మనోహర్, నాగారం నరేష్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట



స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వివాహ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహంలో, మునిపంపుల గ్రామానికి చెందిన బూడిద నరసింహ కుమార్తె వివాహంలో, మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గాదె కృష్ణ సోదరుడి వివాహంలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, నాయకులు జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, గాది శోభారాణి, కునూరు కృష్ణగౌడ్, కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య, అయ్యాడపు నర్సిరెడ్డి, రచ్చ లక్ష్మణ్, జమాలుద్దీన్, పద్మారెడ్డి, తదితరులున్నారు.

లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం నిర్నెముల గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నోముల లక్షమమ్మ కుటుంబానికి జాంబవ మహాసేన ఆదివారం రూ.12వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, చిప్పలపల్లి రవీందర్, నోముల నారాయణ, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



నవతెలంగాణ-భువనగిరి

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజా నీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పి)లకు రూ. 44 వేల వేతనం తోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ర మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బి. విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఎస్సి నర్సింగ్, జనరల్ నర్సింగ్, విద్యార్హతతో, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం 29 వేల జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతున్నారన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఎఐటి యూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుం దని తెలియజేశారు. సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, అధ్యక్షులుగా బి. విజయ, ఉపాధ్యక్షులుగా చైతన్య లావణ్య ప్రధాన కార్యదర్శి ఎం. జోష్నా సహాయ కార్యదర్శి గా అనూష అన్నపూర్ణ కోశాధికారిగా జ్యోతి, ముఖ్య సలహాదారులుగా బానోతు నెహ్రూ నాయక్, సలహాదారులుగా గోరేటి రాములు, సామల శోభన్ బాబు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ సి యు సుజాత, మత్స్యగిరి, సుధాకర్, విజయ రాములు కృష్ణ అండాలు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వెంకటాపురం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభం లో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం ,నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. అధికారులు యుద్ధప్రాతిపదికన గ్రా మాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గడ్డమీది నరసింహ, తుటి వెంకటేశం, నాగరాజు, రైతులు అనిల్ కుమార్, వేముల దశరథ, కొడపాక రాములు, గుంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గాలు లేక పడకేసిన గ్రామపాలన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లాల పెంటయ్య
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన దీక్ష



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గ్రామ నాయకత్వానికి వారు పూలదండలు వేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్ అందించి ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. ఆలాద్రి నుండి గ్రామ అంగన్వాడి కేందం వరకు రోడ్డు గుంతలమాయంగా మారిందన్నారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. దుబ్బాక నుండి జనంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని, నిర్నెముల, కొత్తగూడెం, దుప్పల్లి రోడ్లని మెటల్ రోడ్లుగా మార్చాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి, రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయాలని, నిరూపయోగంగా ఉన్న గోపాల మిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని వారు కోరారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేయాలని, మార్కెట్ యార్డుకు శాశ్వత స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బెల్టు షాపులను నియంత్రించి, రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు రోడ్డుకు బీటీ వేసి, బస్సును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మండల ప్రజా సమస్యలపై జరిగే పాదయాత్రలో దుబ్బాక గ్రామ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెలతామని పరిష్కరించకుంటే ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు నీల అయిలయ్య, మాజీ ఉప సర్పంచ్ మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, సీనియర్ నాయకులు గట్టు నర్సింహ, గట్టు గోపయ్య, డి.వై.ఎఫ్.ఐ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుండాల అనీల్, గాదె రాజ్ కుమార్,శాఖ సహాయ కార్యదర్శి కంబాలపల్లి మత్యగిరి, గాదె పరమేష్,కంబాలపల్లి శ్రీశైలం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, గట్టు మహేష్, కొమ్ము నాగరాజు, జ్యోతి బసు, శివ పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాలలో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి, భూ నిర్వాసితులకు, ఇండ్ల నిర్మాణానికి వెంటనే రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ ఈనెల 17న ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయం పక్కన టిఎన్జీవో కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యలు తెలిపారు. అందరూ సకాలంలో హాజరు కావాలన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామరం



పోరుబాటలో వెలుగులోకి వస్తున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండలంలోని ఆదివారం గ్రామ కార్యదర్శుల సమావేశం కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ.. గ్రామాలలో పట్టణాలలో స్థానికంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు సమస్యల పరిష్కారం కోసం ఆలోచన చేయడం లేదని రోడ్లు డ్రైనేజీ లాంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం తీసుకోవడం జరిగిందని గ్రామ పంచాయతీ తహసిల్దార్ కార్యాలయం ముందు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహా ధర్నాలలో ప్రజలు పాల్గొని పాల్గొనాలని ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ,గ్రామ శాఖ కార్యదర్శి కేంసాహారం, యాదగిరి ,మధుసూదన్ రెడ్డి ,ఏలూరి నరసింహా, లక్ష్మయ్య ,నాయకులు పున్నమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాల్వ కల్వర్టులు పునర్ నిర్మించాలి

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వపై నాసిరకంగా నిర్మించిన కల్వర్టులు శిథిలావస్థకు చేరాయని వెంటనే పునఃనిర్మించి ఫీడర్ ఛానల్ ద్వారా కొమ్మాయిగూడెం చెరువు నింపాలని సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలించి, అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్వపై గతంలో నిర్మించిన కలవర్టులు శిథిలావస్థకు చేరి కూలి పోయాయాన్నారు. గ్రామం మీదుగా ధర్మారెడ్డిపల్లి కాల్వ పోతున్న చెర్వులోకి ఫీడర్ ఛానెల్ లేకపోవడజంతో తరచూ క్రింది గ్రామాల రైతులతో వివాదాలు జరుగుతున్నాయాన్నారు. కాల్వలోకి నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల వ్యాప్తంగా చేసే ప్రజా చైతన్య పాదయాత్రలో ధర్మారెడ్డిపల్లి కాల్వ బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పొట్లచెరువు నాగయ్య, ఎర్ర రవీందర్, అంతటి నరసింహ, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, అవనగంటి శేఖర్,దావనూరి ప్రశాంత్,జల్లెల నాగరాజు, జల్లెల శివకుమార్, గోలి ఉత్తేజు, జాల నరసింహ, తీర్వాల లింగయ్య, కొండగడప నాగేష్, కొండగడప శేఖరు, మోట శీను, పర్నె మల్లారెడ్డి పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని శ్రీ ఎంఎస్ గార్డెన్‌లో రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ కుమారుని వివాహానికి, పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహము శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో జరుగుతున్న వివాహానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపిటిసిలు సాల్వేర్ అశోక్, గాదే పారిజాత, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్ కె చాంద్, యువజన విభాగం మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు మామిళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచులు బత్తిని మహేష్, నాంపల్లి లింగయ్య, నాయకులు మారోజు అనంత చారి, మామిళ్ళ కుమార్, ఆవన గంటి నరసింహ, పులిపలుపుల వీరస్వామి, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శీను, నాగరాజు, అశోక్, మత్స్యగిరి, ప్రదీప్, శీను, మల్లయ్య ఉన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

మాదకద్రవ్యాలపై వినూత్న ప్రచారం

- సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్



నవతెలంగాణ-నూతనకల్

ప్రసిద్ధిగాంచిన రెండో భద్రాదిగా పేరుపొందిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోనీ అంగడిలో నో డ్రగ్స్ -సేవ్ లైఫ్ అనే అంశం మీద కరపత్రాలు పంచుతూ మైక్ సెట్ ఫ్లెక్సీలతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆదివారం వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధూమపానము, మద్యపానము, మాదకద్రవ్యాలు వాడడం ఆరోగ్యానికి ప్రమాదకరమని వాటిని నిర్మూలించాలని ప్రచారం చేస్తూ ప్రజలలో చైతన్యం కల్పించినట్లు వివరించినారు.

పలు దుకాణాల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ- నార్కట్ పల్లి

పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన వేదాక్షి ట్రేడర్స్ మరియు బాలాజీ ట్రేడర్స్ షాపులను ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా దుకాణ యాజమాన్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూది మెట్ల సత్తయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెంల అచ్చాలు సట్టు సత్తయ్య ప్రజ్ఞాపురం సత్యనారాయణ వడ్డే భూపాల్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పొలాలు



- చేతికొచ్చే దశలో ఎండుతున్న పంటలు
- పశువులకు గ్రాసంగా పంటను కోస్తున్న రైతులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండుతున్న ఎండలతో, భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతుండడంతో ఆలేరు మండలంలోని పలు గ్రామాల రైతుల వరి చేలకి ముప్పు తప్పేలా లేదు. రైతులు వేల రూపాయలు ప్రయివేటు వ్యాపారుల వద్ద మిత్తీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి, ఆరుగాలం కష్టపడి వరిసాగు చేస్తే సాగుకు సరియైన సాగునీరు లేక నిట్టనిలువునా పంటలు మొత్తం ఎండిపోయి రైతులు నిండా మునిగి ఆవేదన చెందుతున్న పరిస్థితి నెలకొంది. గుండెలు బాదుకుంటూ కన్నీళ్ళతో మానసిక వేదనకు గురవుతున్నారు. ఈలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రభుత్వం ఎండిపోయిన వరికి ఎకరానికి యాభై వేలు నష్టపరిహారం కింద చెల్లించాలని సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతులు ఆర్థిక, మానసిక వేదనకు గురవుతారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ నిలవదనే నానుడు ఉన్న సంగతి తెలిసిందే. ఆలేరు మండలం గుండ్ల గూడెం, టంగుటూరు, కందిగడ్డ తండా,శ్రీనివాస్ పురం, కొలనుపాక, కొల్లూరు, శర్బానాపురం, గొలనకొండ గ్రామాలలోఎండిపోయిన వరి పైరును సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీల ప్రతినిధి బృందం గత వారం రోజుల నుండి పర్యవేక్షించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండీ కూడా ఆలేరు ప్రాంతానికి సాగు నీరును అందించే గంధమల్ల, తపస్పల్లి మినీ ప్రాజెక్టుల నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. సాగునీరును అందించడంలో గంధమల్ల ప్రాజెక్ట్ ను పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం,మోసం చేసిందని,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎండిన పొలాలను ప్రభుత్వం సంబంధిత అధికారులచే శాస్త్రీయంగా పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతు ను పాలకులు నిట్టనిలువునా ముంచుతున్నారని,అంతా దాన్యమే అయినప్పటికీ సన్నాలకు మాత్రమే అయిదు వందల బోనస్ అంటూ ఆ సన్నాలకు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. వరిసాగు ప్రారంభించిన కానుండి రైతుకు అన్నీ ప్రతికూల పరిస్థితులేనని నేడు వరి సాగు మొత్తం సాగు నీరు లేక సర్వం పంట పొలాలు ఎండిపోయాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. ఎండిపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న సమయంలో రైతులు గొల్లున ఏడుస్తూ కంటనీరు పెట్టారని వారి బాధలు వర్ణనాతీతం అని ఆవేదన చెందారు. నష్టపరిహారం చెల్లించి రైతులకు అండగా నిలబడని పరిస్థితే వస్తే మాత్రం ప్రస్తుత ప్రభుత్వాన్ని రైతులు గద్దెదింపుతారని హెచ్చరించారు.



ఆలేరును కరువు మండలంగా ప్రకటించాలి : సీపీఐ(ఎం)

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయిన, ఆలేరు మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. మండలంలోని శ్రీనివాసపురం, పటేల్ గూడెం , తూర్పుగూడెం, శర్బానాపురం, గుండ్ల గూడెం పరది శివ లాల్ తండా, కొలనుపాక ఇతర అనేక గ్రామాలలో పంట పొలాలు ఎండిపోయాయి. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పంట పెట్టుబడి పెట్టిన రైతులు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి. రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు నేడు నష్ట పోయారు. అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి. నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అమరవీరుల ఆశయాన్ని సాధించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు



నవతెలంగాణ-కేతపల్లి

అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు.కేతేపల్లి మండలం కాసనగూడు గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త చెరుకు జానమ్మ ,85 అనారోగ్యంతో మృతి చెందినారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు మాట్లాడుతూ కాసనగూడు గ్రామంలో ఎంతోమంది విప్లవకారులకు తెలంగాణ సాయుధ పోరాటంలో ఆశ్రయం ఇచ్చినటువంటి గ్రామం తెలంగాణ సాయుధ పోరాటంలో యుక్త వయసులోనే రజాకార్ సైన్యంతో పోరాడి ప్రాణాలు అర్పించినటువంటి పసునూరి వెంకటరెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడంలో చివరివరకు ఎర్రజెండా వెంట ఉండి సిపిఎం చేపట్టి అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నటువంటి వ్యక్తి చెరుకు జానమ్మ అని కొనియాడారు. అమరవీరుల ఆశయాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం గ్రామ ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల సుధీర్ సూర్యాపేట జిల్లా నాయకులు చెరుకు సత్తయ్య చెవుగోనీ నాగయ్య గుండగాని శ్రీనివాస్ సుంకరి సత్తయ్య, చెరుకు సత్తయ్య చెరుకు వెంకన్న టంగుటూరి వెంకన్న గుండె గాని శ్రీనివాస్ చెరుకు రమేష్ నీలం సైదులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చవద్దని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చవద్దని పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడే తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం పెట్టింది అన్నారు. ఆదివారం వాసవిసత్రంలో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇప్పటికే గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆధ్వర్యంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి మరియు వివిధ మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు, కోశాధికారి తడుపునూరి శేఖర్, ఉపాధ్యక్షులు ఓరుగంటి మట్టయ్య,పట్టణ కిరాణా సంఘం అధ్యక్షులు అయ్యప్ప, మధు, కుకడపు రామ్మోహన్ రావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, గాయత్రి, భాస్కర్, గుండా రమేష్, అనంత రాములు, దాస నాగేశ్వరరావు, ,రామారావు వెంకటేశ్వర్లు , చిరంజీవి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన ,వెంకటలక్ష్మి ,పద్మావతి ,ఝాన్సీ రాణి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

గ్రామాలలో పేరుకపోయిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈసందర్భంగా హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ పేదలు ఇండ్లు కట్టుకుని పట్టాలు కప్పుకొని జీవిస్తున్నారు. ఇండ్లలోకి పోవడానికి సరైన దారులు లేవని చీకటిలో వెళ్లాలంటే భయంగా ఉంటుందని అంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఏ ప్రభుత్వం వచ్చినా తమ బ్రతుకులు మారటం లేదని అన్నారు. అధికారులను వీధి లైట్లు వేయ్యమని అడిగితే మా దగ్గర బడ్జెట్ లేదు. ఎవరైనా డొనేట్ ఉంటే ఇస్తామని అంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వీధిలైట్లు ఈఆ రోడ్డులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఇంకా గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, లేని వారు ఉన్నారని, వారందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక గ్రామంలో రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారని, అర్హత కలిగిన వారందరికి వెంటనే పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, సీపీఎం సీనియర్ నాయకులు చికూరి తిరుపయ్య, మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, అన్నపునేని మాధవరావు, వీరమల్ల, చిన్న సాయిలు, గ్రామస్తులు రాజాలు, వెంకన్న, మాధవి, నాగమణి, సైదులు, లచ్చయ్య పాల్గొన్నారు.

యాదయ్యకు మాజీ వైస్ ఎంపీపీ నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి యాదయ్య ఆదివారం మృతి చెందడంతో మాజీ వైస్ ఎంపీపీ బద్దల ఉమారమేష్ యాదయ్య భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డుపల్లి రాజు, గోగు వెంకటరమణ, మాజీ వార్డ్ సభ్యులు అంతటి మల్లేష్, మధ్యపురి సత్యనారాయణ, చెరుకు రాజు, కునూరు శ్రీకాంత్, కోనూరు నాని, మేడి కృష్ణ, మాజీ ఎంపిటిసి మేడి రామలింగం తదితరులు నివాళులర్పించారు.

ముఖ్యమంత్రి సహాయనిదితో లక్షలాది మంది పేదలకు సహాయం

- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ముఖ్యమంత్రి సహాయనిదితో లక్షలాది మంది పేదలకు సహాయం అనితెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 34 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది)పథకం ద్వారా మంజూరు అయిన రూ.9,45,000 విలువ గల చెక్ లను ఆదివారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధీ పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ సత్య సాయి సేవ సమితి సేవలు అభినందనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. నకిరేకల్ పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సత్య సాయి సేవ మందిరంలో ఆదివారం శంకర కంటి ఆసుపత్రి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వీరేశం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో 99 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని, 16 మందికి ఆపరేషన్లకు రిఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ గర్రే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు దేవర్శెట్టి శ్రీనివాసులు, సభ్యులు మిట్టపల్లి యాదగిరి, పారేపల్లి రంగయ్య, చిలుకూరి లక్ష్మీనరసయ్య, గజ్జెల హనుమాన్, గర్రె నాగమణి, రజిని, లీలావతి, నాగవల్లి, వైద్యులు శ్రీ వర్ష, క్యాంప్ కోఆర్డినేటర్ శివ రంగ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాగార్జునసాగర్

భారతీయ జనతా పార్టీ ఓబిసి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల రామారావు (వెంకటేశ్వర్లు) కు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన కంచర్ల రామారావు పెరాలసిస్ వచ్చి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆదివారం వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తన వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మన్నెం రంజిత్ యాదవ్ అందజేశారు. వీరితోపాటు బిజెపి పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చలమల్ల వెంకట్ రెడ్డి, బిజెపి పార్టీ యస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాందాస్, బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ వామనగిరి జయమ్మ 4వ వార్డు బూత్ అధ్యక్షురాలు తంగరాజు సుమ, మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, బీజేవైఎం సాగర్ అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు, శ్రీను పాల్గొన్నారు.

ఐతరాజు యాదయ్యని పరామర్శించిన పలువురు నాయకులు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ ఐతరాజు యాదయ్య ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం ఇంటి వద్దకు వెళ్లి పలువురు నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య,లింగాల రాములు,మిర్యాల రాములునార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జొన్నలగడ్డ రాజశేఖర్,మామిడి సుధాకర్ రెడ్డి, గొలుసుల చందు, ముంత సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్ర రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 178లో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆనాడు ఇండ్లను నిర్మించుకోలేదని అన్నారు. గత రెండు మూడేళ్ల క్రితం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు పోరాటం చేసిన ఫలితంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి ప్రభుత్వ స్థలంలో ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని అప్పటి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు, ఇచ్చిన హామీ మేరకు ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు నాటించారు తప్ప పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. నాటినుండి నేటి వరకు మూడు ప్రభుత్వాలు మారిన రాయరావుపేట పేదలకు సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు, నేడు గ్రామంల్లో ఇల్లు లేక ఒక ఇంట్లోనే మూడు కుటుంబాలతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియోజవర్గానికి 3,500 ఇందిరామ్మ ఇండ్లు నిర్మాణం చేస్తామని చెప్పింది .అందుకు ప్రజాపాలన సందర్భంగా గ్రామ సభ నిర్వహించింది, ఈ గ్రామసభలో సొంత జాగా ఉన్న వాళ్లను మాత్రమే ఎంపిక చేశారని గుర్తు చేశారు, సొంత జాగా లేని వాళ్ళు సర్వే నెంబర్ 178లో ఆదివారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారని తెలిపారు, గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయుటకు స్థానిక తహసిల్దార్, ఆర్డీవో ,కలెక్టర్, ఎమ్మెల్యే ,మంత్రి ,బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎరుకల ఎల్లయ్య గౌడ్ ,నాయకులు మెట్టు వినోద్ కుమార్, యాదగిరి, గంగాధరి చంద్రయ్య, గంగాధరి కృష్ణ ,గద్దె శివాని, గద్దె విజయ, పోరుబోతుల, అనుష, కలమ్మ, పద్మ, కుమార్, అరుణ్, భాగ్యమ్మ, ఉపేందర్, ఉమారాణి, కృష్ణ ,మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఎండిన పంట పొలాల పరిశీలన



నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం టంగుటూరు, కందిగడ తండా, శ్రీనివాసపురం, కొలను పాక గ్రామాలలో ఎండి పోయిన వరి చేలని ఆదివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్‌లు మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రైతులు ఆర్థిక, మానసిక వేదనకు గురవుతారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ నిలవదని బిక్ష పతి ,జనార్ధన్ స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఆలేరు మండలం టంగుటూరు, కందిగడ్డ తండా,శ్రీనివాస్ పురం,కొలనుపాక గ్రామాలలోఎండిపోయిన వరి పైరును సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా కమిటీల ప్రతినిధి బృందం పర్యవేక్షించింది. ఈ సందర్భంగా బిక్షపతి,జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ప్రధాన ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇక్కిరి నర్సింహులు, బండి బబిత, మాలోత్ బుజ్జి, గోధుమ సత్తయ్య, లక్ష్మీనారాయణ,కృష్ణ, మాలోత్ లాలు, మాలోత్ మోతీలాల్,మాలోత్ బోర్లాల్, మాలోత్ తులసి, మాలోత్ దసరా,మాలోత్ చిన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ప్రజా సంఘాల జిల్లా,డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య, మాలోత్ మోతీలాల్,మారుజోడు సిద్దేశ్వర్, తమ్మిడి అంజయ్య, మామిడాల బాల మల్లేష్, యెలగందుల సిద్దులు, మారు జోడు కుమార్, యెర్రంబెల్లి ఐలయ్య,గోధుమ కొమురయ్య, మారుజోడు నర్సింహులు, కొత్తపేట వీరమల్లు, నల్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ ఆలేరు టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లపై సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఏజాజ్, కే వెంకటేశ్వర్ రాజు, ఎం శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, నీలం వెంకట స్వామి, గంధమల్ల అశోక్, పోరళ్ళ సతీష్, మన్నే సంతోష్, మల్లెల శ్రీకాంత్,కుళ్ళ నర్సింహులు, కృష్ణమూర్తి, లోకేష్, జాంగిర్, భాస్కర్, అంజనేయులు, శ్రీనివాస్ అందె అఖిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్‌లను నిర్మించాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వేలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వము సర్వే నెంబర్ 359/2లో మూడెకరాలలో 97 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్లాట్‌లలో వీరందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పరచాలని మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనికి రోజు కూలి రూ.300 ఇవ్వాలని రేషన్ కార్డులు, ఇండ్లు వికలాంగుల, వితంతు, వృద్ధాప్య పింఛన్లు, మంజూరు చేయాలని రైతుబంధు, రైతు భరోసా అమలు చేయాలని ఎండిపోయిన పంట పొలాలకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బెల్లం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకటనారాయణ, శాఖ కార్యదర్శ ముసుకు వీరస్వామి, కాసాని వినోద్, కంభంపాటి వీరస్వామి, వినోద్, అంజమ్మ వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

ఆల్ఫా హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -రామన్నపేట



మండల కేంద్రంలోని ఆల్ఫా హై స్కూల్ లో 2010-11 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రాల్లో ఉత్సాహపరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయులు మమత మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, సైదులు, శ్రీనివాస్, రఫిక్, అంజనేయులు, ముత్యాల స్వామీ లను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సతీష్, ప్రవీణ్, రవి, సాయి, గణేష్, మహేష్, ఉపేందర్, ముకేష్, శివ,లావణ్య అశ్విని, తేజశ్రీ, ప్రణయ, దివ్య నరేష్, మనోజ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ-ఆలేరుటౌన్



మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఆలేరు మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోక నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పై అక్రమ సస్పెన్షన్ను వెనువెంటనే ఎత్తివేసి సభలోకి స్వాగతించాలని డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ఎత్తివేసేదాకా ఇలాంటి పరిణామాలు తప్పవని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, పట్టణ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రాస్తారోకో పాల్గొన్నారు.



ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న...

వల్లభ మిల్క్ పరిశ్రమ

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమ వెదజల్లుతున్న వ్యర్థ రసాయనాల కాలుష్యం తూప్రాన్‌పేట గ్రామ ప్రజలకు శాపంగా మారింది. పరిశ్రమ నుండి వెలువడుతున్న కలుషిత వ్యర్థ జలాలను కంపెనీ ఆవరణలోని బోరు బావుల్లోకి వదులుతున్నట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బావుల్లోని నీరు విషతుల్యంగా మారుతుంది. ఆ నీటిని వినియోగిస్తే పంట చేళ్లు, తోటలు ఎండిపోతున్నాయి.

- భూగర్భంలోకి వ్యర్థ రసాయనాల పారబోత
- ఎండిపోతున్న పంటలు...మృత్యువాత పడుతున్న మూగ జీవాలు
- పట్టించుకోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు


పరిశ్రమలోని కలుషిత వ్యర్థ రసాయనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం మూలంగా తూప్రాన్‌పేట గ్రామ పరిధిలోని సుమారు 30 బోర్లలోని నీరు పంటలకు పనికిరాకుండా పోయిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పరిశ్రమ సమీపంలో ఉన్న ఓ రైతు తోటలోని బావి నీరు విషతుల్యంగా మారడంతో బాధిత రైతు 2022 డిసెంబర్‌లో కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదుచేశారు. పీసీబీ అధికారులు వచ్చి ఆ బావిలోని నీటి నమూనాలను తీసుకువెళ్లి ల్యాబ్‌లో పరీక్షించారు. దీంతో ఆ బావి నీటిలో ప్రాణాంతకమైన విష రసాయనాలు కలిసినట్టు బయటపడింది. ఆ బావినీటిని మామిడి తోటకు వినియోగించడంతో తోటలోని కాతకు వచ్చిన


విషపూరితమైన బావి నీరు

మామిడి చెట్లు ఎండిపోయాయి. అలాగే ఏప్రిల్ 2, 2020న స్థానిక రైతు బద్దుల జంగయ్యకు చెందిన నాలుగు గేదెలు, ఒక ఆవు ఆ పరిశ్రమ నుండి వెలువడిన కలుషిత నీరు తాగి మృతిచెందాయి. మృతిచెందిన వాటి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు ఉంటుందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని సదరు రైతు ఆవేదన వ్యక్తంచేశారు. వల్లభ పరిశ్రమ నుండి వెలువడుతున్న కలుషిత జలాలు భూగర్భంలో మహమ్మారిలా విస్తరించి రైతులకు తీవ్ర నష్టం చేకూర్చుతున్నాసంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు రైతుల నుండి వెల్లువెత్తుతున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వల్లభ పాల పరిశ్రమ నుండి లంచాలు దండుకొని రైతులు, ప్రజల గోడు పట్టించుకోవడం లేదని


ధర్నా చేస్తున్న బాధిత రైతులు

బాధితులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమలోని బాయిలర్‌లో బ్రికెట్, బొగ్గును మాత్రమే వాడేందుకు అనుమతి


చనిపోయిన ఆవు

ఉండగా అందుకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా కలపను వినియోగిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు జరిమానా విధించి, చేతులు దులుపుకున్నారే తప్ప పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని బాధితులు తెలిపారు. ఇంత జరుగుతున్నా పరిశ్రమ నిర్వాహకులపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తుందని బాధితులు ప్రశ్నిస్తున్నారు. పరిశ్రమ ఆవరణలో కలుషిత నీటిని శుద్ధిచేసే ప్లాంటు ఉన్నప్పటికీ దానిని వాడకుండ వ్యర్థ జలాలను బోరు బావుల ద్వారా భూగర్భంలోకి పంపిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా పీసీబీ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారుల పనితీరు పట్ల ఆగ్రహించిన తూప్రాన్‌పేట గ్రామ రైతులు, ప్రజలు పరిశ్రమ వద్ద ధర్నా చేపట్టారు. గ్రామానికి శాపంగా మారిన వల్లభ పాల పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకొని మూసివేయాలని వారు డిమాండ్‌చేశారు. అధికారులు సరైన చర్యలు తీసుకోకపోతే న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. బాధితుల ఆందోళనకు స్పందించి చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, పోలీస్ ఇన్స్ పెక్టర్ మన్మథకుమార్‌లు పరిశ్రమను సందర్శించి, పరిస్థితిని తెలుసుకున్నారు. తదుపరి చర్యల కోసం పీసీబీ అధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వల్లభ పాల పరిశ్రమ వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయి పరిశీలనకు రానున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వల్లభ పాల పరిశ్రమపై తగు చర్యలు తీసుకొని, తూప్రాన్‌పేట బాధిత రైతులు, ప్రజలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్‌చేస్తున్నారు.

వల్లభ పరిశ్రమ కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి
మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి




తూప్రాన్‌పేట గ్రామ సమీపంలోని వల్లభ పాల పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. బోరుబావుల్లోని నీరు కలుషితమై పంటలు పండించుకునేందుకు వీలు లేకుండా పోయింది. పరిశ్రమపై తగు చర్యలు తీసుకొని గ్రామ ప్రజలు, రైతులకు న్యాయం చేకూర్చాలి.

ప్రాణాంతకమైన కాలుష్య పరిశ్రమలను మూసివేయాలి
సీపీఐ(ఎం) మండలకార్యదర్శివర్గ సభ్యులు బొజ్జ బాలయ్య



చౌటుప్పల్ మండలంలో ఉన్న ప్రాణాంతకమైన కాలుష్య కారక పరిశ్రమలను మూసివేయాలి. పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వీడాలి. పీసీబీ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. వల్లభ మిల్క్ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకొని, పరిశ్రమను మూసివేయించి ప్రజలకు న్యాయం చేయాలి.

కలుషిత నీరు తాగి నా గేదెలు మృతిచెందాయి
తూప్రాన్‌పేటకు చెందిన బాధితుడు బద్దుల జంగయ్య



వల్లభ పాల పరిశ్రమ వదిలిన కలుషిత నీటిని తాగి నేను ఎంతో ప్రాణంగా పెంచుకున్న నాలుగు గేదెలు, ఒక ఆవు ప్రాణాలు వదిలాయి. దీంతో నాకు నాలుగు లక్షల రూపాయల నష్టం జరిగింది. నా గోడును అధికారులకు మొర పెట్టుకున్నా నాకు న్యాయం జరగలేదు. ఇప్పటికైనా నాకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

కలుషిత నీటితో నా పంట ఎండిపోయింది
తూప్రాన్‌పేటకు చెందిన బాధితుడు బక్కతట్ల ఐలయ్య



వల్లభ పరిశ్రమ భూగర్భంలోకి వదిలిన విష జలాలతో నా వ్యవసాయ బావిలోని నీరు కలుషితమైంది. నీరు రంగు, వాసనగా మారి పంటకు పనికి రాకుండా పోయింది. ఆ నీటిని చేనుకు వాడితే చేను పూర్తిగా ఎండిపోతుంది.



పేదలకు వరం సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 173మంది బాధితులకు మంజూరైన 30 లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోంతం అలివేలు సంజీవ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



పీఎమ్ శ్రీ పథకాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలని సీఐటీయూ యూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన అంగన్వాడీ టీచర్ల,ఆయాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నూతన జాతీయ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.అంగన్వాడీ టీచర్ల, ఆయా ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17,18 వ తేదీలలో నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు జరిపే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాడి అరుణ, పైళ్ళ పద్మ,దాచెపల్లి జ్యోతి, కొత్తపల్లి అపర్ణ, కోమటి రెడ్డి క్రిష్ణ వేణి, గీత, సునీత, అలివేలు మంగ, కోనేటి మమత, కనకమ్మ,జాయెధ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని క్వింటా రూ.2800 లకు తగ్గకుండా కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

వరి ధాన్యాన్ని 2800 రూ.లకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలోని పంట పొలాల వద్ద రైతుల ధాన్యాన్ని సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం యాసంగి సీజన్ లో మార్చి మొదటి వారంలో 2800 రూపాయలకు ధాన్యం కొనుగోలు చేశారన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్ కోతలు మొదలవుతున్న తరుణంలో రైస్ మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి ధాన్యాన్ని 2300,2400 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు.రైతులు గత సంవత్సరం కంటే ఈ సారి పొలాలు సరిగ్గా లేక అధిక పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. వరి ధాన్యాన్ని 2800 రూపాయల కు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వారి వెంట సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి, నాయకులు పతాని శ్రీను,ప్రణీత్ రెడ్డి,పుట్టల సైదులు,అయితగాని విష్ణు,రెమడాల భిక్షం మరియు రైతులు వెంకన్న,యల్లయ్య,అంజయ్య,సైదులు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బంజారా హోలీ సంబురాలు

నవతెలంగాణ- త్రిపురారం

మండలంలోని పెద్దతండ పానుగోతు తండలో హెూళి సంబరాలను బంజారా సోదరి, సోదరీమణులు శనివారం తెల్లవారు జామున ఆదివారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి రాగడప, ఉల్సాయిపాలెం, కాపువారి గూడెం,పల్గు తండ,లచ్య తండాలతో పాటు 14 తండాలకు చెందిన నాయక్ పానుగోత్ నాగు నాయక్, కరోబార్ చిన్నా నాయక్ ఆద్వర్యంలో బంజారా నాయకులు,మహిళలు గత పక్షం రోజుల నుండి హెూళి ఆడి వారి సంస్కృతి,సంప్రదాయాలను చాటుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున సమీకరించిన కట్టెలతో హెూళి మంటలు పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడి,ఆటలు ఆడారు. పాడి పంటలు బాగుండాలని,సంతానం లేని వారికి సంతానం కలగాలని కోరుకున్నారు.కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామాల పెద్దలు,మహిళలు,యువకులు, మంగతా నాయక్,వస్రాం నాయ క్,సునీల్ నాయక్,హనుమా,బాలు నాయక్,సైదా, నాగు నాయక్,మాత్ర్య,రమేష్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలి
- ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎండి.సలీం



నవతెలంగాణ-నల్లగొండ

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య భవనంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సయ్యద్ హషం ,మాజీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.సలీం హజరై మాట్లాడుతూ విద్యార్థి ,యువజన సంఘాలు కేవలం సమస్యల కోసమే కాకుండా ఇలాంటి కులమతాలకతీతంగా అందరూ కలిసి ఉండాలని రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న మైనార్టీ సోదరులకు ఇలాంటి ఇఫ్తార్ విందులు పెట్టడం ఎంతో మంచిదన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో లౌకిక దేశంగా చూడకుండా కేవలం భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడం కోసం కంకణంగట్టుకుందన్నారు. భారతదేశంలో హిందూ ముస్లిం సిక్కు సాయి హంసే బోలో భాయి భాయి అంటూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ , మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర మాజీ నాయకులు కోట్ల అశోక్‌రెడ్డి, మాజీ నాయకులు దండంపల్లి సత్తయ్య, నాయకులు రవి , డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల నరేష్ పట్టణ అధ్యక్షుడు పాలాదీ కార్తీక్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు ఎం.ఏ సైఫ్, మారుపాక కిరణ్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-క్లాక్‌టవర్

దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయస్సులో తన ప్రాణాన్ని ఉరి కొయ్యను ముద్దాడి వదిలిన భగత్ సింగ్ , రాజ్ గురు, సూక్ దేవ్ వంటి యువకిషోరాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సందర్భంగా సోమవారం నల్గొండ పట్టణంలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని విద్యార్థులు, యువతి, యువకులు భాగస్వాములు కావాలని , డి.వై.ఎఫ్.ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల.నరేష్‌లి పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, నేటి యువత కూడా భారతదేశ స్వాతంత్రం పోరాట స్ఫూర్తిని వారిలో ఇముడ్చుకొని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యలు కావాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మహిళలను కాపాడుకోవాలనీ,ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికడుతూ , అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పనకై నిర్వహిస్తున్న డి.వై.ఎఫ్.ఐ పోరాటంలో యువతి, యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని, కోరారు. ఈ సమావేశం లో, డివైఎఫ్ఐ నల్గొండ పట్టణం అధ్యక్షులు పాలధి. కార్తీక్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కిరణ్, నాయకులు కుమార్ నాయక్, అంజి, కృష్ణ,శశి పాల్గొన్నారు.

పోడు భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి

పోడు భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బాణాలకుంట గ్రామంలో ఇంటింటి పోరుబాట కార్యక్రమంలో మాట్లాడుతూ 2018 లో తెలంగాణ వ్యవసాయ సంఘ పోరాట ఫలితంగా మండలంలో దాదాపు 500 మందికి పోడు భూముల హక్కు పత్రాల పేరుమీద నేడు ఆన్లైన్లో నమోదు లేదని పంటల రుణాలు ఇవ్వని పరిస్థితి ,దీంతోపాటు రైతు భరోసా, రుణమాఫీ ఇవ్వటం లేదు గత ప్రభుత్వం పోడు భూములకు 82 మంది దరఖాస్తు చేసుకుంటే మొత్తం రిజెక్ట్ చేయడం జరిగింది ఇదే గ్రామంలో ప్రభుత్వం భూమి సర్వేనెంబర్ 40 42 43 నెంబర్లు 58 ఎకరాలు రెవెన్యూ భూమిని ఫారెస్టు అధికారులు పర్యావరణ పేరుతోటి ఆక్రమించుకొని గిరిజనులను సేద్యం చేయకుండా ఫారెస్ట్



అధికారులు అడ్డుకుంటున్నారు రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే చేయించి గిరిజన పేదలకు పంచాలని పోడు భూములకు దరఖాస్తు చేసుకున్న 82 మందికి హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, రైతులు భీముడు, శీను ,సీతారాములు, దేవ శంకర్ పాల్గొన్నారు

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సిటీ టాలెంట్ హైస్కూల్ చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిటీ టాలెంట్ హైస్కూల్ లో ది సైన్స్ ఒడిస్సీ-2025 ఏ జర్నీ త్రూ సైన్స్ పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథాశక్తిని ప్రదర్శించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తే వారు తమ ఆలోచనలకు మరింత పదును పెట్టి మరిన్ని అద్భుతాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు విభిన్న ఆలోచనలతో ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం



అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ డైనోసార్, గాలి బాబా, ఆకాశగంగా, పనామా కెనాల్, సోలార్ సిస్టమ్, వాటర్ రాకెట్స్, మాయ చిలుక, సెంటర్ ఆఫ్ గ్రావిటీ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2024 పదోతరగతి మూల్యాంకన నిధులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

2024 సంవత్సరపు పదవ తరగతి పరీక్షల పేపర్ మూల్యాంకన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వకపోవడం చాలా శోచనీయమని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస చారి పెరుమాళ్ళ వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20 లోపు 2024 సంవత్సరంలో ఎస్ ఎస్ సి మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావలసిన మూల్యాంకన రెమ్యూనరేషన్ ను వారి ఖాతాలో జమ చేయకపోతే నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని అవసరమైతే ఈసారి పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం బహిష్కరిస్తామని హెచ్చరించారు.

పల్లె రవిని పరామర్శించిన బిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ కి కాలు ప్యాక్చర్ కాగా, హైదరాబాదులోనూ ఒక ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరంను ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. సానుభూతి తెలియజేశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభలు నిర్వహించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

దేశ స్వాతంత్రం కోసం, బ్రిటిష్ ముష్కరులు అమలు చేసిన అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్‌సింగ్ రాజగురు, సుఖదేవుల వర్ధంతి సభలు ప్రతి గ్రామ గ్రామాన వాడవాడన నిర్వహించాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు(ఎస్) మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలోని జన్నుసార్ స్మారక భవన్లో పివైఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పివైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫీడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినరని భగత్‌సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు, మతోన్మాదం, కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి, యువతరం, ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిలేరు, బతిని ఎల్లయ్య, సుదగాని వెంకన్న, ఉదయ్, కుంట రవి, కొరివి ప్రవీణ్, వరుణ్ సందేశ్, వై మధు, గోపాల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్ అన్నారు. శంభో సోలార్ ఎనర్జీ సర్వీసెస్ కేంద్రంలో శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఐ అండ్ జనరల్ ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.తమకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా 35 బ్రాంచ్ లలో తాము వైద్య సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ నందు కంటి సమస్యలతో పాటు ఇతర దీర్ఘకాలిక రోగాలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను తెలిపేలా, అవగాహన కల్పించేందుకే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. కృష్ణదాస్ మాట్లాడుతూ మన శరీరంలో కళ్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ఆయుర్వేద వైద్య విధానంలో అనేక వ్యాధులను నయం చేయవచ్చని తెలిపారు.శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ లో కంటి సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి భాస్కర్, దారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎస్సి వర్గీకరణ బీసీ కుల గణన చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో జరిగే కృతజ్ఞత సభకు శనివారం మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎస్సిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పశుల అశోక్ యాదవ్ నాయకులు దరిపెల్లి వీరన్న కట్ట మల్లారెడ్డి బొడ్డుపల్లి అంజయ్య మూడ్ మోహన్ నాయక్ బంటు బద్రి తొనుకు నూరి సైదులు గౌడ్, గోరుగంటి రామకిషన్ రావు చూరకంటి చంద్రారెడ్డి పాల్వాయి నాగరాజు వెలిమినేటి కృష్ణ ప్రశాంత్, పగ్గిళ్ల అశోక్ రెడ్డి కళ్లెం కృష్ణారెడ్డి, కేశవాచారి తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండల కేంద్రానికి చెందిన రాగటి ఆదినారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మృతుని కుటుంబానికి యాభై కేజీల బియ్యంన్ని అందచేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ గౌడ సంఘం నాయకులు బిసు చందర్ గౌడ్ ఉపాధ్యక్షులు నాతి రాజు ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న, మాజీ అధ్యక్షులు పోనాగని జహంగీర్ నాయకులు బూడిద నాగరాజు,బూడిద స్వామి, శిగ లక్ష్మన్,పోతాగని శ్రీను, బూడిద వెంకటేష్, రాగటి మత్యాగిరి, బూడిద శేఖర్, భాను పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండల కేంద్రంలోని తిమ్మాపురం ఎక్స్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ లో తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేష్ మృతిచెందగా ఆదివారం కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురెల్లి నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షులు గొడ్డటి శ్రీనివాస్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, తుమ్మల మహేందర్ రెడ్డి, తొలుపునూరి మల్లయ్య, బొంత రవి, కోసన అబ్బయ్య, కోసనసత్తయ్య, సోమయ్య, నాగం మల్లారెడ్డి, తొలుపునూరి నర్సయ్య, ఏనుగు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

31వతేదీ లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపాలిటీలో ఇంటి పన్నులు బకాయి దారులు ,మార్చి నెల 31వ తేదీ లోపు ఇంటి పన్నులు చెల్లించాలని ఆలేరు పురపాలక కమిషనర్ బి శ్రీనివాస్ పట్టణ ప్రజలను కోరారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ , వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు కలసి స్పెషల్ డ్రైవ్ చేపట్టి వార్డులలో తిరుగుతూ ప్రజలకు అవగాహన ఇంటి పన్నులు పెట్టుకప్పుడు చెల్లించాలని కోరుతూ అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగిస్తున్నందున 31 మార్చి 2025 లోపు ఇంటి పన్నులు చెల్లించని వారికి పెనాల్టీ రూపంలో అధిక భారం అయ్యే అవకాశం ఉన్నందున 31 లోపు ఇంటి పన్నులు చెల్లించగలరని సూచించారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించుటకు 25 శాతం రాయితీ పై కూడా కార్యాలయంలో అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రామలింగంపల్లి శివరెడ్డిగూడెం దంతూరు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనేపూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) శివరెడ్డిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు పూర్తయినా కూడా ఇప్పటికే రోడ్డు పనులు పూర్తి చేయకుండా వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగంపల్లి నుండి శివరెడ్డిగూడెం వరకు పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేసి చిన్నేరుపైన వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. శివారెడ్డి గూడెం గ్రామానికి ఇంద్రియాల నుండి వచ్చే రోడ్డు పోచంపల్లి నుండి వచ్చే రోడ్డు పూర్తిగా గుంటలమయమై ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి గుంతల మాయమైన రోడ్లను పూడ్చాలని రామలింగంపల్లి నుండి దంతూర్ వరకు రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, నాయకులు వెంకటేష్, వీరారెడ్డి, లక్ష్మీ నరసింహ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల నవీన్‌కు రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగింది ఆదివారం ట్రాఫిక్ సీఐ అంజాపల్లి నాగమల్లు బాధితున్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ప్రమాదాలను నివారించడంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తనదైన శైలిలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య బొజ్జ శ్రీనివాస్ బత్తుల సుధాకర్, బత్తుల సోమయ్య బొజ్జ మల్లయ్య, తిరుమలేష్, నాగేష్, మధు, నాగభూషణ్, ముత్తమ్మ మారెమ్మ పాల్గొన్నారు.

గృహప్రవేశంలో పాల్గొన్న దైద రవీందర్



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ లో బైక్ మెకానిక్ సంఘం కార్యదర్శి రాంపల్లి రామాచారి నూతన గృహప్రవేశ పూజ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం పోలోజు సైదులు

నవతెలంగాణ-మద్దిరాల

హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సై దులు ఆరోపించారు. ఆదివారం ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం పోరుబాట కా ర్యక్రమంలో పోలుమల్ల లో ప్రజా సమస్యలు తెలుసుకొని ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పేదప్రజలకు అనుకూలమైన అనేక సంక్షేమ పథకాలు ఆసరా పింఛన్ నెలకు రూ: 4000కు పెంచుతామని ఒకే కుటుంబంలో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికీ కలిపి రూ.5000 ఆసరా పింఛన్ ఇస్తామని,కౌలు రైతుల ఎకరాకు 5000 రైతుభరోసా ఇచ్చి ఆదుకుంటామని భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12000 ఆర్థిక సాయం అందిస్తామని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ఇప్పటికే రెండు దపాలుగా ఆర్భాటంగా ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలు గుర్తించి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు లబ్ధిదా రులను గుర్తిం చినట్టు ఆర్భాటం చేయడం తప్ప ప్రజల సమస్యలు తీర్చిన పాపాన పోలేదు, ప్రతి ఎన్నికలకు ముందు పాలకులకు సంక్షేమ పథకాలు గుర్తు వస్తుందే తప్ప అమలు చేయడంలో శ్రద్ధ కనపరచడం లేదనీ గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం వలన రైతు కూలీలు దూర ప్రాంతాలకు ఆటోలపై కూలి పనికి వెళ్తున్నారని అన్నారు. తక్షణమే ఉపాధి హామీ పనులను చేపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దీకొండ రంగయ్య, పాతూరి మల్లారెడ్డి, చిదిరాల నారాయణ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ పేర్కొన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ప్రధాన రహదారిపై , పాత ఎంపీపీ కార్యాలయం నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వైశ్య ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పట్టుదల, కార్యదీక్షతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అన్నారు. నేటి యువత ఆయన పట్టుదలను, లక్ష సాధనను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం కోదాడ గాంధీ గుడుగుంట్ల అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పైడిమరి సత్య బాబు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, అవోపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, వంగవేటి శ్రీను, చల్ల ప్రకాష్ రావు, వంగవేటీ గురునాదం, ఓరుగంటి పాండు,డోగుపర్తి హైమ , చల్ల లక్ష్మి నరసయ్య, వెంపటి ప్రసాద్, బండారు శ్రీను, జగిని ప్రసాద్ గరిడేపల్లి లక్ష్మణ్ రావు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవేటి భరత్ చంద్ర, ఆర్యవైశ్య , వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద దహనం చేశారు. దళితుని అవమానపరిచిన విధంగా వాక్యాలు ఉన్నాయని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బర్రె నరేష్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్‌అధ్యక్షులు సామల రవీందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పుట్టగిరి, టౌన వైస్ ప్రెసిడెంట్ పోకల యాదగిరి, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, అందే నరేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ కకునూరు మహేందర్, టౌన్ సేవాదళ్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి పాల్గొన్నారు.